


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153
# వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 20 | శనివారం 20 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## మూసీ రివర్ ఫ్రంట్‌కు కేంద్రం అనుమతి

### ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి

రక్షణ శాఖ భూములు వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతి

83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగించుకోవడానికి క్లియరెన్స్ ఇచ్చిన కేంద్రం

వేగవంతం కానున్న మూసీ ఫేజ్-1 పనులు



2

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం వేట..

-ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణలోకి చొరబడేందుకు మావోలు యత్నిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం

-తాలిపేరు ప్రాజెక్టు పరిసరాలను రెడ్ జోన్‌గా ప్రకటించిన ప్రత్యేక బలగాలు

-అడవుల్లోనే ఉండిపోయిన అగ్రనేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్



వార్త సాక్ష్యం :దట్టమైన ఏజెన్సీ అడవులు మరోసారి తుపాకుల మోతకు, బూట్ల చప్పుళ్లకు రెడీ అవుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి భారీ సంఖ్యలో మావోయిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2

# తెలంగాణ రాష్ట్రంలో జనసేన ప్రజల పార్టీ

- ప్రజల సమస్యలే మన అజెండా కావాలి
- తెలంగాణ ఆకాంక్షలు, ఆశలు తీరేలా పని చేద్దాం
- దేశ సమగ్రత, సమైక్యతకే మొదటి ప్రాధాన్యం
- తెలంగాణ స్ఫూర్తిని పూర్తిగా అర్థం చేసుకున్నవాడిని
- కేరళం, తమిళనాడు, కర్ణాటకలోనూ ఇప్పుడు జనసేన ప్రస్థానం మొదలైంది
- తెలంగాణలో ప్రజల సమస్యలు వినేలా జనవాణి నిర్వహణ
- తెలంగాణ నుంచి పలువురు పార్టీలో చేరిక
- తెలంగాణ రాష్ట్రశీలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



హైదరాబాద్ జూన్ 19 వార్త సాక్ష్యం : తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నవాడిని. ఇక్కడి నేల, పోరాటం, త్యాగాలు అన్నీ నాకు స్ఫూర్తినిచ్చాయి. తెలంగాణలో కులరహితంగా యువత సాగించే హక్కుల పోరాటాలు ఎంతో విలువైనవి. ఇది పోరాటాల నేల.. ధన్యభూమి. తెలంగాణ గడ్డ నుంచే జనసేన ప్రస్థానం మొదలైంది. దేశ సమగ్రతను కాపాడుతూ, తెలంగాణ ఆకాంక్షలు, ఆశలు ప్రతిఫలించేలా, ప్రతిబింబించేలా సిద్ధాంతపరమైన భావజాలంతో తెలంగాణలో జనసేన పార్టీ తన రాజకీయ



ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని మణికొండ ప్రాంతంలో పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. తెలంగాణ పార్టీ నాయకుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కొబ్బరికాయ కొట్టి కార్యాలయాన్ని ప్రారంభించారు. రిబ్బను కత్తిరించిన అనంతరం, ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు



-సంగారెడ్డిలో రాహుల్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు

-రాహుల్ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్న జగ్గారెడ్డి

-దేశం కోసం మోదీ ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్న

వార్త సాక్ష్యం:టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన మార్క్ పొలిటికల్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై -3లో

## రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది



రాహుల్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్ లో కేక్ కట్ చేసిన మహేశ్ గౌడ్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే రాహుల్ లక్ష్యమని వెల్లడి

కార్పొరేట్ పెత్తందారుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శ

వార్త సాక్ష్యం:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం 'గాంధీ భవన్'లో వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భారీ కేక్ మిగతా3లో

## రాహుల్ పీఎం, రేవంత్ మరోసారి సీఎం కావడం ఖాయం



స్టేషన్ ఘన్ పూర్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసిన కడియం శ్రీహరి

మోడ ప్రభుత్వానికి కూడా అదే రీతిలో బుద్ధి చెబుతారన్న శ్రీహరి

వార్త సాక్ష్యం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బర్త్‌డే సెలబ్రేషన్స్‌లో స్థానిక ఎమ్మెల్యే మిగతా2లో



## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన..

### హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు

వార్త సాక్ష్యం: సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని అల్లు అర్జున్‌ను ఆదేశించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు మిగతా2లో

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం

-సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత

-కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసా కార్మికులను

-కలవకుండా పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపాటు



వార్త సాక్ష్యం: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత 2



## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..

-ఇటీవల అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక ఒప్పందం

-కొనసాగింపుగా స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలు

-ఒప్పందం అమలు, పర్యవేక్షణపై ఈ చర్చలు

-అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వాయిదా పడినట్లు వైట్‌హౌస్ ప్రకటన

-సాంకేతిక, లాజిస్టిక్ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

వార్త సాక్ష్యం: అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్తాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం 7

# తెలంగాణ రాష్ట్రంలో జనసేన ప్రజల పార్టీ

–మొదటిపేజీ తరువాయి: జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని మణికొండ ప్రాంతంలో పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. తెలంగాణ పార్టీ నాయకుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కొబ్బరికాయ కొట్టి కార్యాలయాన్ని ప్రారంభించారు. రిబ్బను కత్తిరించిన అనంతరం, ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కొత్తగా పార్టీలో చేరిన వారి సమక్షంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు.
తెలంగాణలో పార్టీ ప్రయాణం ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు భావజాలాన్ని నమ్మి నాతో ఇంతకాలం ప్రయాణం చేసిన నాయకులు ఇక మీదట కీలక భూమిక పోషించాలి. కొత్తగా వచ్చిన వారికి పార్టీ భావజాలం అర్థం అయ్యేలా దిశానిర్దేశం చేయాలి. పార్టీ కోసం నిబద్ధతతో నిలబడిన తెలంగాణ జనసైనికులు, వీర మహిళలు, నాయకులే నా గుండె చప్పుడు. సైద్ధాంతిక భావజాలంతో ఇంతకాలం మనం ముందుకు నడిచాం. ఇప్పుడు దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. జనసేన పార్టీ... పీపుల్స్ పార్టీ అనే విషయం చాటి చెప్పాలి. రాజకీయాల్లో ప్రజల సమస్యలు వినే ఓపిక అవసరం. ఓ వ్యక్తి తన సమస్యను చెప్పుకోవడానికి మన దగ్గరకు వస్తున్నారంటే వారిని మొదట గౌరవించాలి. వారి సమస్యను సావధానంగా వినాలి. పరిష్కారాన్ని కనుగొనాలి. తెలంగాణలోనూ జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయండి. అన్ని ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను వినండి. మన దగ్గరకు వచ్చే వారి సమస్యలను పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లండి. అప్పటికీ పరిష్కారం కాకుంటే ప్రజా ఉద్యమాలను ఎలా చేయాలో ఆలోచిద్దాం. మొదట ప్రజల సమస్యలను పూర్తిగా వినేందుకు ఓ వేదికను సిద్ధం చేయండి. అన్ని ప్రాంతాల్లోనూ ఇది బలంగా పనిచేసేలా చూడండి. సమస్యలపై పోరాటం ఒక్కటే రాజకీయాల్లో పనికిరాదు. మనల్ని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరినీ పట్టించుకోవాలి. కమ్యూనికేషన్ అనేది చాలా ముఖ్యం. ఎవరు ఎక్కువ, తక్కువ అనే బేధం లేకుండా ఐకమత్యంగా ముందుకు వెళ్లడం పార్టీకి చాలా అవసరం. పార్టీ సిద్ధాంతాలను నమ్మి పార్టీలోకి వచ్చే యువతరాన్ని ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దు. వారికి సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజా పోరాటాల్లో బలమైన ముద్రను వేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రాంతం భారతదేశానికే గుండెకాయలాంటిది. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలతో హైదరాబాద్ లో అయిదు రోజులపాటు పోలీస్ యాక్షన్ జరిగింది. ఈరోజు ప్రజల్లో ఇంత సుందరమైన ప్రాంతం భారతావని సిగలో కలికితురాయిగా మెరుస్తోంది. ఇలాంటి ప్రాంతం గురించి, ఇక్కడి ప్రజల గురించి పార్టీ నాయకులు ప్రాణం పెట్టి పోరాడాల్సిన అవసరం ఉంది. తెలంగాణ పోరాట స్ఫూర్తి దేశానికే ఆదర్శం కావాలి.
తెలంగాణలో గొప్ప మేధావులు, పోరాట యోధులు, కవులు, కళాకారులున్నారు. దాశరథి కృష్ణమాచార్యులు, చాకలి ఐలమ్మ, కాళోజీ,సర్వాయి పాపన్న వంటి ఇంకెందరో గొప్పవారు ఉన్న ఈ నేల







జనసేన పార్టీకి కీలకం కానుంది. జనసేన పార్టీ సిద్ధాంతాలు విస్తరిస్తున్నాయి. కేరళం, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల్లోని వారు సైతం పార్టీ కోసం పనిచేయడానికి ముందుకు వస్తున్నారు. ఒకప్పుడు తెలంగాణలో చిన్నగా ఎలా అయితే పార్టీ మొదలైందో అలాగే ఆయా రాష్ట్రాల్లోనూ ఇప్పుడు పార్టీకి బలం వస్తోంది. తెలంగాణలో ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్య మీద, సమాజాన్ని ప్రభావితం చేసే ప్రతి అంశం మీద నాయకులు అడ్రెస్ చేయండి. వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లకుండా, కేవలం విధానపరమైన అంశాల మీద గట్టిగా కొట్లాడండి. లోతుగా చర్చించి, విషయం ప్రజలకు అర్థం అయ్యేలా వివరించండి. అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యం, న్యాయం చేసేలా సామాజిక తెలంగాణకు కట్టుబడి ముందుకు వెళ్లాం. మీకు తోడుగా లక్షలాది మంది జనసైనికులు, వీర మహిళలున్నారు. వారు మీ పోరాటాలకు స్ఫూర్తి పొందితే కోట్లాది మంది అవుతారు. తెలంగాణకు ఆయువుపట్టుగా మారుతారు... జై భారత్... జై తెలంగాణ " అన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి, రామ్ తాళ్లూరి, కోశాధికారి ఎ.వి.రత్నం, పార్టీ తెలంగాణ ఇంఛార్జి ఎన్ శంకర్ గౌడ్, పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారాం రాజలింగం, పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, ఆర్ కే సాగర్, తనీష్, సంపత్ నాయక్, సతీష్ రెడ్డి, సురేష్ రెడ్డి,రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మచ్చా సుధాకర్, ప్రజీత్ గౌడ్, రాజేష్, దాసరి రవీష్, వీర మహిళలు కావ్య,లిఖిత, శిరీష, నిహారిక తదితరులు పాల్గొన్నారు.
జనసేన పార్టీలో చేరిన ప్రముఖులు
జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు శుక్రవారం పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి శ్రీ పవన్ కళ్యాణ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా పనిచేయాలని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తీర్చేలా పనిచేయాలని సూచించారు.
పార్టీలో చేరిన వారిలో.... కుత్బుల్లాపూర్ నుంచి ముదునూరు నరసింహా, గాయత్రి ముదునూరి, చేవెళ్ల నుంచి తనూజ రెడ్డి, దుబ్బాక నుంచి బాగన్న రవీందర్ రెడ్డి, శంషాబాద్ నుంచి కె. శ్రీనివాసరెడ్డి, శేరిలింగంపల్లి నుంచి షేక్ ఫరీద్, మేడూరి సరస్వతి, మలక్ పేట నుంచి బి. విజయరామరావు, పాల్వంచ నుంచిలత్తి మురళి, వరంగల్ నుంచి డాక్టర్ పద్మజా దేవి, సనత్ నగర్ నుంచి ఉమామహేశ్వరరావు, సూర్యాపేట నుంచి ఆకుల వెంకటేశ్వరరావు, నల్గొండ నుంచి భానుప్రకాష్, హైదర్ గూడ నుంచి గోడాల భాస్కర్, ఎల్బీ నగర్ నుంచి శోభన్ బాబు, రాజేంద్రనగర్ నుంచి పర్వేందర్ సింగ్, కూకట్ పల్లి నుంచి పెచ్చటి మురళీ పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసి ప్రజా శ్రేయస్సుకోసం పాటుపడాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు

# మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి..

–మొదటిపేజీ తరువాయి: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టులో ఒక కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం పని అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అనుమతుల ప్రకారం... ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని సుమారు రూ. 533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల రక్షణ శాఖ భూమిని గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల కోసం వినియోగించుకోవడానికి కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. లీగల్, డిఫెన్స్ నిబంధనల ప్రకారం ఇరు ప్రభుత్వాల మధ్య జరిగిన సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియకు కేంద్ర రక్షణ శాఖ తుది ఆమోదం తెలిపింది. దీంతో బాపూఘాట్ పరిసరాల్లో ప్రతిపాదిత అంతర్జాతీయ స్థాయి స్మారక చిహ్నాలు, పర్యాటక హంగుల నిర్మాణానికి ఉన్న ప్రధాన లీగల్ అడ్డంకులు తొలగిపోయాయి. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. "మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించి మా ప్రభుత్వం పెట్టుకున్న సుదూర లక్ష్యాలు సాధించడంలో ఇదో చారిత్రాత్మక మైలురాయి. మూసీ పరివాహక ప్రాంతాన్ని కేవలం కాంక్రీట్ కట్టడాలుగా కాకుండా.. పర్యావరణ, సాంస్కృతిక, అద్భుతమైన ప్రజా ఆస్తిగా మార్చడమే మా ప్రభుత్వ ప్రధాన సంకల్పం" అని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన క్లియరెన్స్‌తో మూసీ ఫేజ్-1 పనులు మరింత వేగవంతం కానున్నాయి.

# రాహుల్ పీఎం, రేవంత్ మరోసారి సీఎం కావడం ఖాయం

–మొదటిపేజీ తరువాయి: దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ పీఎం కావడం, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి మరోసారి సీఎం కావడం వంద శాతం పక్కా అని కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. "తెలంగాణలో మాకు ఇక ఎదురే లేదు, తిరుగే లేదు అన్నట్లు అహంకారంతో వ్యవహరించిన కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పారో మనమంతా చూశాం. రానున్న రోజుల్లో కేంద్రంలోని బీజేపీ, మోదీ ప్రభుత్వానికి కూడా దేశ ప్రజలు అదే రీతిలో బుద్ధి చెప్పడం ఖాయం" అని అన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను రాహుల్ గాంధీ ఒంటరిగా ఎండగడుతున్నారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు, అణగారిన వర్గాల బాధితులకు అండగా ఉంటూ పార్లమెంట్‌లో రాహుల్ గళం విప్పుతున్నారని ప్రశంసించారు

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం వేట..

–మొదటిపేజీ తరువాయి: అడవుల నుంచి భారీ సంఖ్యలో మావోయిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దుల గుండా తెలంగాణలోకి చొరబడేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో అటు ఛత్తీస్‌గఢ్, ఇటు తెలంగాణ సరిహద్దుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ చొరబాటు యత్నాలను ప్రాథమిక దశలోనే తుత్తునియలు చేసేందుకు ఇరు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగాలు రంగంలోకి దిగాయి. మావోయిస్టులు అడవి మార్గాల గుండా మైదాన ప్రాంతాల్లోకి రాకుండా ఉండేందుకు సరిహద్దులోని అత్యంత కీలకమైన 'తాలిపేరు' ప్రాజెక్టును స్పెషల్ ఫోర్సెస్ (ప్రత్యేక బలగాలు) తమ పూర్తి అధీనంలోకి తీసుకున్నాయి. ప్రాజెక్టు పరిసరాలను రెడ్ జోన్‌గా ప్రకటించి, అడవి గుండా వెళ్లే ప్రతి రహదారిని, చిన్న చిన్న కాలిబాటలను సైతం పోలీసులు పూర్తిగా బ్లాక్ చేశారు. అనుమానాస్పదంగా రాకపోకలు సాగించే ప్రతీ ఒక్కరిని జల్లెడ పడుతున్నారు. గతంలో ప్రభుత్వాలు ప్రకటించిన పునరావాస ప్యాకేజీలను తిరస్కరించి, ఇంకా అడవుల్లోనే ఉండిపోయిన అగ్రనేతలే లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతున్నట్లు సమాచారం. గతంలో మావోయిస్టు పార్టీలో పనిచేసి, ప్రస్తుతం లొంగిపోయి సాధారణ జీవితం గడుపుతున్న పాత సానుభూతిపరుల కదలికలను కూడా ఇంటెలిజెన్స్ నిశితంగా గమనిస్తోంది. అడవుల్లో ఉన్న యాక్షన్ టీమ్స్‌కు క్షేత్రస్థాయి నుంచి రసాయనిక సామాగ్రి, ఆహార సరుకులు లేదా అంతర్గత సమాచారం లాంటి లాజిస్టిక్ సపోర్ట్ ఏమైనా అందుతోందా అనే కోణంలో పోలీసులు అణువణువు తనిఖీలు చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో అత్యాధునిక ఆయుధాలతో రంగంలోకి దిగిన ఇరు రాష్ట్రాల ప్రత్యేక బలగాలు సంయుక్తంగా ఏజెన్సీ గ్రామాలను చుట్టుముట్టి భారీ కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. ఎప్పుడు ఏ వైపు నుంచి తుపాకీ గర్జన వినబడుతుందో తెలియని సందిగ్ధావస్థతో ప్రస్తుతం సరిహద్దు ఏజెన్సీ గ్రామాలు బిక్కుబిక్కుమంటున్నాయి.

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం

–మొదటిపేజీ తరువాయి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం" అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు. అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు. "అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఐటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు" అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ (సమీా) ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన..

–మొదటిపేజీ తరువాయి: థియేటర్ యజమాన్యాన్ని ఏ1 నుంచి ఏ10 వరకు నిందితులుగా చేర్చారు. 23 మందిని నిందితులుగా చేర్చి పోలీసులు చార్జ్‌షీట్ వేశారు. అల్లు అర్జున్‌తో పాటు మిగిలిన వారికి కూడా నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది.

**కేసు వివరాలు..**

2024 డిసెంబర్ 5వ తేదీన పుష్ప-2 సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. డిసెంబర్ 4వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు పడ్డాయి. ప్రీమియర్ షో చూడ్డానికి రేవతి అనే మహిళ తన కుమారుడు శ్రీతేజ్‌తో కలిసి సంధ్య థియేటర్‌కు వచ్చింది. ఈ నేపథ్యంలోనే థియేటర్ దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆమె సంఘటనా స్థలంలోనే మృతి చెందగా.. శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు.
ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అతడిని చర్లపల్లికి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మొదట నాలుగు వారాల మధ్యంతర బెయిల్, ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.

## 24 వరకు తెలంగాణలో వడగాల్పులు..

# ఆ వెంటనే భారీ వర్షాలు కురిసే అవకాశం!

తీవ్రమైన ఎండలు, వడగాల్పులతో అల్లాడిపోతున్న తెలంగాణ, పొరుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఉపశమనం కలిగించే చల్లని కబురు అందించింది. వచ్చే నాలుగైదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణతో పాటు ఒడిశా, ఝార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్ లోని కొన్ని ప్రాంతాలకు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో కొంతకాలంగా పొడి వాతావరణం, తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో, రుతుపవనాల రాకతో వచ్చే వారం నుంచి వర్షాలు ఊపందుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన బలమైన ఎల్ నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల గమనం సాధారణం కంటే చాలా నెమ్మదిగా సాగుతోంది. దీనివల్ల దేశవ్యాప్తంగా వర్షాలు ఆలస్యం కావడమే కాకుండా, అనేక రాష్ట్రాల్లో వర్షపాత లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఐఎండీ నివేదికల ప్రకారం దేశంలోని 741 జిల్లాల్లో 239 జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కాగా, మరో 230 జిల్లాల్లో అత్యంత తీవ్రమైన వర్షపాత లోటు ఏర్పడింది. ఈ జాప్యం ఖరీఫ్ సీజన్ సాగుపై, తాగునీటి వనరులపై తీవ్ర ప్రభావం చూపుతుండటంతో అటు వ్యవసాయ రంగం, ఇటు ప్రభుత్వ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.తెలంగాణలో రుతుపవనాలు విస్తరిస్తాయని చెబుతున్నప్పటికీ.. జూన్ 20 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.


# రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది

-మొదటిపేజీ తరువాయి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం 'గాంధీ భవన్'లో వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భారీ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, సమాన అవకాశాలు కల్పించడమే రాహుల్ గాంధీ ప్రధాన రాజకీయ లక్ష్యమని అన్నారు. "దేశంలో నిరుద్యోగం, నిత్యావసరాల ధరల పెరుగుదల వంటి కీలక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వ విధానాల్లో స్పష్టమైన మార్పు రావాలి" అని చెప్పారు. రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతతో కూడిన నవ భారత నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కేవలం కొద్దిమంది కార్పొరేట్ పెత్తందారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలకు మరింత సేవలందించేందుకు రాహుల్ గాంధీకి భగవంతుడు దీర్ఘాయుష్షును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు

-మొదటిపేజీ తరువాయి: సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ కష్టపడి నిర్మించిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను... నేటి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటీకరణ చేస్తూ లూటీ చేస్తోందని మండిపడ్డారు. "నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రాహుల్ గాంధీ ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరా గాంధీ), తండ్రి (రాజీవ్ గాంధీ), తల్లి (సోనియా గాంధీ) ఈ దేశం కోసం ఏం త్యాగాలు చేశారో, ఎలాంటి సంస్థలు నిర్మించారో నేను ఆధారాలతో సహా వివరిస్తా. మరి గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారో బీజేపీ నేతలు సమాధానం చెబుతారా?" అని సూటిగా ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని... ఈ లెక్కన దేశ యువతకు ఇప్పటివరకు ఏకంగా 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశం బాగుపడాలన్నా, నిరుద్యోగం అంతమవ్వాలన్నా రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కాకుండా.. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల జ్ఞాపకార్థం జగ్గారెడ్డి దంపతులు దాదాపు 350 మంది పాఠశాల చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

# "వన్ మంత్ -- ఫోర్ విజిట్" ఆత్మకూరులో ప్రత్యేక గ్రీవెన్స్





-అర్జీలపై క్షేత్రస్థాయి పరిశీలనతో నెల రోజుల్లో పరిష్కారం లక్ష్యం
-ప్రతి సమస్యపై అధికారుల వ్యక్తిగత బాధ్యత, ప్రజలకు నేరుగా సమాచారం అందజేయాలి
-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
-నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక
-శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 18 వార్త సాక్ష్యం

ప్రజల నుంచి అందిన వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. "వన్ మంత్ -- ఫోర్ విజిట్" పట్టణంలోని ఎం.ఎం. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాలతో పాటు, ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ వరుసగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసిన ఈ విధానాన్ని ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను నేరుగా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన వారికి రశీదులు అందజేసి, వచ్చే బుధవారం లోపు ఆయా గ్రామాల్లో అధికారుల బృందాలు పర్యటించి సమస్యలను పరిశీలిస్తాయని తెలిపారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ అంశాలు, భూమి వివాదాలు సహా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యల స్వభావాన్ని బట్టి మండల, నియోజకవర్గ, జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో పరిష్కార చర్యలు చేపడతామని, రాష్ట్ర స్థాయికి పంపాల్సిన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కారం సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అవసరమైన చోట వ్యక్తిగతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై నిరంతర సమీక్ష ఉంటుందని, పూర్తి చేసిన పనులు, ఆర్థిక అనుమతులు పొందిన అంశాలు, ఆర్థికేతర సమస్యల పరిష్కార వివరాలను క్రమం తప్పకుండా నివేదించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. త్వరలో అధికారులకు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించి కార్యాచరణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన గ్రీవెన్స్ వ్యవస్థను ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందన్నారు. నెలలో వచ్చే నాలుగు వారాల్లో ఒక్కో మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా క్రమపద్ధతిలో తమ సమస్యలను అధికారులకు వివరించి, ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు ఆత్మకూరు మండలానికి చెందిన షేక్ రిజ్వాన తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రస్తుతం తన అత్తగారి హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్‌లో తన భర్త హుస్సేన్ పేరు లేకపోవడంతో, ఆయన పేరును కూడా అదే హౌస్‌హోల్డింగ్ మ్యాపింగ్‌లో చేర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఆత్మకూరు పట్టణానికి చెందిన సి. ఆది నారాయణమ్మ, సర్వే నంబర్ 971లో ఉన్న తన 3 ఎకరాల భూమిని బాలస్వామి అనే వ్యక్తి ఆక్రమించి సాగు చేస్తున్నాడని ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. ఆత్మకూరు పట్టణంలోని ఇందిరా గాంధీ నగర్‌కు చెందిన కె. రూపవతి, తాను గతంలో మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో పనిచేసినప్పటికీ ప్రస్తుతం ఉద్యోగం మానేశానని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ రికార్డుల్లో తాను టీజీటీ హిందీ ఉపాధ్యాయురాలిగా, ప్రభుత్వ ఉద్యోగిగా నమోదై ఉండటంతో "తల్లికి వందనం" పథకం ప్రయోజనం అందడం లేదని పేర్కొన్నారు. అందువల్ల తన పేరును ప్రభుత్వ ఉద్యోగుల జాబితా నుంచి తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్, అర్బన్ సీఐ, ఓ మహేశ్వర్ రెడ్డి. రూరల్ సీఐ. సురేష్ కుమార్ రెడ్డి ఆత్మకూరు ఎక్సైజ్ ఇఛార్జి సీఐ రామాంజనేయులు, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ, ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక, మండల ప్రజా పరిషత్ అధికారి, నాగేంద్రుడు, మండల వ్యవసాయ శాఖ అధికారిని హేమలత, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. సత్యనారాయణరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సివిల్ కోర్టుల అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా శాఖమూరి గిరిరాజు

-శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు

ఆత్మకూరు జూన్ 18 వార్త సాక్ష్యం

పట్టణంలో సీనియర్ న్యాయవాది శాఖమూరి గిరిరాజు ఆత్మకూరు సివిల్ కోర్టు ల అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా పూల పుష్పాలతో శాలువలతో సన్మానించి ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా శాఖమూరి గిరిరాజు మాట్లాడుతూ తన నియామకానికి ఎమ్మెల్యే సహకారం అందించడంతో ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు, వీరి వెంట సీనియర్ న్యాయవాదులు గోవింద రెడ్డి , వెంకటేశ్వర్లు , కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు స్థిరమైన లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగాలి

-రాచపూడి బాలరాజు, మోటివేషనల్ స్పీకర్



ఆత్మకూరు జూన్ 18 వార్త సాక్ష్యం

జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, లో వ్యక్తిత్వ వికాసం - క్యారీర్ గైడెన్స్ అనే అంశం పై ఏర్పాటు చేసిన సమావేశం లో మోటివేషనల్ స్పీకర్ రాచపూడి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు స్థిరమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని మన ఆలోచనలను, ప్రవర్తనను, మన పనితీరు, మన భవిష్యత్తును తీర్చిదిద్దే సాధనాలుగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ లతో ఎక్కువ సమయం గడుపుతున్నారని, మొబైల్ కు దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని వారి పట్ల గౌరవ భావంతో మెలగాలని తెలియజేశారు ఈ సమావేశంలో ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాపాధ్యాయులు ఉమా రాణి అధ్యాపకులు సెట్కూరు సిబ్బంది శ్రీనివాస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక ఉద్యోగస్తులకు రావాల్సిన జీతాలు త్వరలో చెల్లిస్తాం

-జిఎంఆర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ హామీ



సున్నిపెంట జూన్ 19 వార్తసాక్ష్యం

సున్నిపెంట గ్రామంలో శుక్రవారం జిఎంఆర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ను, ట్రేడ్, యూనియన్, సెంటర్, ఆఫ్ ఇండియా. (టి యు సి ఐ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై. ఆశీర్వాదం. కళాశాల ప్రిన్సిపాల్ కు వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ, తమ పరిధిలో పనిచేస్తున్న స్వీపర్లు, అసిస్టెంట్లు, వాచ్మెన్లా సిబ్బందికి గత ఎనిమిది నెల లుగా జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన నిత్యవసర ధరలు గ్యాస్ ధరలు పిల్లల ఫీజులు మెడికల్ అనేక రకాల సమస్యలతో కుటుంబ భారం పెరగడంతో స తమతమవుతూ, సకాలంలో జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల కు గురి అవుతున్నారని. తక్షణమే వారికి రావాల్సిన జీతాలు ఇప్పించాలని, అదేవిధంగా 22 మంది గా పని చేస్తున్నటువంటి తాత్కాలిక ఉద్యోగస్తులందరినీ కాంట్రాక్ట్ లేదా ఔట్సోర్ కింద చేర్చాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేసి అనుకూలంగా జీతాలు పెంచాలని సుప్రీంకోర్టు గైడెన్స్ అమలు చేయాలని వారిని కోరడం జరిగింది. స్పందించిన ఆయన ఇప్పటికే వారి జీతాల చెక్కులకు సంబంధించి స్టేజిలో వేశామని, అది రాగానే వారికి జీతాలు చెల్లిస్తామని అని తెలిపారు. అదేవిధంగా సీనియారిటీ కలిగిన వారికి ప్రభుత్వ జీవోల ప్రకారం అవకాశం ఉంటే వారికి ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిలో వారిని చేర్చుకుంటామని వారు హామీ ఇచ్చారు. వీరి వెంట జిఎంఆర్ తాత్కాల్ ఉద్యోగస్తులు అరుణ, యేసు, సుల్తాను, కుమారి. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం జూన్ 19 వార్త సాక్ష్యం

శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన వారాహి డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ప్రతి రోజు సాయంకాలం నుండి నృత్య ప్రదర్శన కార్యక్రమం తో సంస్కృతిక కార్యక్రమాలు చేపడతారు మహాగణపతిం, మూషికవాహన, ఆనందనర్తనగణపతిం, శివశివ శంకరా, ఆనందతాండవం, శివతాండవం, శంభో...శివశంభో.. తదితర గీతాలకు అక్షిత, కీర్తన నృత్యప్రదర్శన చేస్తారు ఈ నిత్య కళారాధనలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో నృత్య కళాకారుల సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శనివారం 20 జూన్, 2026

## ఉద్యాన నర్సరీలను బలోపేతం చేస్తాం

-ఐటిడిఏ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి మంద మకరందు

వార్త సాక్ష్యం జూన్ 19 ఉట్నూర్ :



ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలోని ఉద్యాన నర్సరీలను బలోపేతం చేసి రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని ఐటిడిఏ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఐఏఎస్ తెలిపారు.శుక్రవారం నాడు ఐటిడిఏ అధికారులతో కలిసి మంచిర్యాల జిల్లా భీమారంలోని ఉద్యాన నర్సరీని సందర్శించి అక్కడ పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు, అవసరమైన వసతులు కల్పించాలని ప్రాజెక్ట్ అధికారిని అక్కడి అధికారులు కోరారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రైతులకు ఉపయోగపడే అన్ని రకాల పంటలపై అవగాహన కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ,ఉద్యాన, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి నర్సయ్య,జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రమాదేవి,ఉద్యాన అధికారి సందీప్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి రాహుల్ గాంధీ వంటి ధైర్యవంతమైన నాయకత్వం అవసరం

-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

ధర్మఘంట జూన్ 19 ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో :



దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడే నాయకత్వం నేడు అత్యంత అవసరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.నోట్ల రద్దు, జీఎస్టీ, రూపాయి విలువ పతనం, పెట్రోల్ ధరల పెరుగుదల వంటి ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై రాహుల్ గాంధీ నిరంతరం ప్రజల తరపున స్వరం వినిపిస్తున్నారని అన్నారు.భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచుకుని వారి విశ్వాసాన్ని సంపాదించారని తెలిపారు.దేశ యువత న్యాయం,సమాన అవకాశాలు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన వైపు ఆశతో చూస్తోందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థ నేడు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ, రాజ్యసభ నామినేషన్ల వ్యవహారంలో పారదర్శకత లోపించిందని విమర్శించారు. పార్లమెంట్‌లో జాతీయ భద్రత, విదేశాంగ విధానాలకు సంబంధించిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు. దేశ గౌరవం, ప్రజాస్వామ్య విలువలు మరియు రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేసిన గడ్డం వంశీకృష్ణ,' 'ప్రజాస్వామ్యం కోసం, న్యాయం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది"అని అన్నారు.

## దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ

-భావి భారత ప్రధానిగా చూడడమే ప్రజల ఆకాంక్ష..
-మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు..

వార్త సాక్ష్యం జూన్ 19 ఖమ్మం



ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్‌కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి







-ఆత్మకూరు పట్టణంలో గ్యాస్ వినియోగదారులకు అవగాహన
-ముఖ్య అతిథులుగా చీఫ్ రీజినల్ మేనేజర్ పంకజ్ కుమార్
-ఆత్మకూర్ గౌరీ శంకర్ గ్యాస్ నిర్వాహకులుగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

ఆత్మకూరు జూన్ 18 వార్త సాక్ష్యం

గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో, శుక్రవారం పట్టణంలోని అర్బన్ కాలనీలో గ్యాస్ వినియోగదారుల భద్రత అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ రీజనల్ మేనేజర్ ఫంకజ్ కుమార్ హాజరయ్యారు ముందుగా సేల్స్ ఆఫీసర్ (ఆసియం) మాట్లాడుతూ మహిళలకు గ్యాస్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతిరోజు మహిళలు వంట రూములో వంట చేసేముందు గ్యాస్ సిలిండర్ ఆన్ చేసి అంటించక ముందే మళ్లీ వేరే పనిలో ఉంటుంటారు, అప్పుడు గ్యాస్ లీక్ అయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది ,గ్యాస్ అంటించక ముందే ఇంటిలోని కిటికీలు వెంటీ లెటర్స్ ఓపెన్ గా ఉంచాలి. గ్యాస్ లీక్ అయి వాసన వస్తుంటే వెంటనే లైట్లు వేయడం గాని, ఆఫ్ చేయడం గాని చేయకూడదు, సిలిండర్ విషయంలో ఏదైనా సమస్య వస్తే వెంటనే 1906 నెంబర్ కు ఫోన్ చేసి మెకానిక్ పిలుచుకొని ఆ సమస్యను పరిష్కరించుకోవాలి, అంతేకానీ మనము తెలియకుండా ఎలాంటి ప్రయత్నాలు చేయకూడదు. గ్యాస్ సిలిండర్ మీ ఇంటికి వచ్చిందంటే ముందుగా సిలిండర్ ఎక్స్పైరీ డేట్ చూసుకోవాలి. సి ట్వంటీ నైన్ ఉంది అంటే 2029 వ సంవత్సరం చివర మూడు నెలల వరకు అని అర్థం జాస్వినియోగదారులు గ్యాస్ పైప్ ఐదు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా మార్చాలి లేకుంటే పైపు ద్వారా గ్యాస్ లీకై ప్రమాదం జరిగే అవకాశం ఉంది

**గ్యాస్ లీక్ అయి మంటలు ఏర్పడినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు అగ్నిమాపక శాఖ అధికారి రాజు**

వంట గదిలో గ్యాస్ లీక్ అయి మంటలు ఏర్పడినప్పుడు మహిళలు కుటుంబ సభ్యులు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఫైర్ ఆఫీసర్ రాజు తెలిపారు మంటలు ఏర్పడినప్పుడు పక్కనే ఉన్న బకెట్ సిలిండర్ పై బోర్లిస్తే వెంటనే మంటలు ఆరిపోతాయని లేదా మనకు అందుబాటులో ఉన్న దుప్పటి క్లాత్ తీసుకుని మంటలు వస్తున్న సిలిండర్ పై కప్పితే మంటలు ఆరిపోతాయని వెంటనే రెగ్యులేటర్ బంద్ చేయాలని తెలిపారు గ్యాస్ లీక్ అయి మంటలు వస్తున్నప్పుడు భయపడి గ్యాస్ సిలిండర్ను ఈడ్చుకుంటూ వస్తారని అలా కాకుండా సిలిండర్ను పైకి ఎత్తుకొని రావాలని తెలిపారు మరియు ముఖ్యంగా గ్యాస్ వినియోగదారులు గ్యాస్ స్టవ్ పైన పెట్టకుండా గ్యాస్ స్టవ్ కింద పెట్టి సిలిండర్ పైన ఎత్తులో పెడుతుంటారని అలా పెట్టకూడదని గ్యాస్ స్టవ్ కింద సిలిండర్ పైన ఉంచాలని తెలిపారు వినియోగదారులు గ్యాస్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉంటూ పలు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఇలాంటి ప్రమాదాలు ఉండవని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ డిస్టిక్ సప్లై ఆఫీసర్ శ్రీనివాసులు డిఎస్ఓ రవికుమార్ ఫైర్ సిబ్బంది గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది అర్బన్ కాలనీ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిలో ఇల్లు కోల్పోయింది ఒకరైతే పరిహారం మరొకరికి





-అధికారుల చుట్టూ ప్రదర్శనలు
-నేటికీ పరిహారం అందని వైనం
-ప్రజా వేదిక సమస్యలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు

ఆత్మకూరు జూన్ 19 వార్త సాక్ష్యం

నంద్యాల - కల్వకుర్తి జాతీయ రహదారి 167 కె జాతీయ రహదారి లో ఆత్మకూరు పట్టణానికి చెందిన షేక్ పర్వీన్ కు జగనన్న కాలనీలో ప్లాట్ నెంబర్ 429 ఇల్లు కోల్పోయి దాదాపు సంవత్సరము నుండి నేటి వరకు పరిహారం అందలేదు అంటూ పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినప్పటికిని స్పందించడం లేదు రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులు పీజీఆర్ఎస్లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి విచారణ చేసి పర్వీన్ కు అదే పేరు కలిగిన మరొక పర్వీన్ కు అధికారులు అమౌంట్ జమ చేశారు ఈ విషయంపై ఎన్నిసార్లు తిరిగినప్పటికిని అధికారులు స్పందించలేదు ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని సహాయం చేయాల్సిన అధికారులు నిర్లక్ష్య వైఖరితో లేక మరేదైనా అనుమానాలు రేకెత్తే విధంగా ఒకరి డబ్బులు మరొకరికి ఎలా వేస్తారని పర్వీన్ ఆవేదన వ్యక్తపరిచారు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో దాదాపుగా మూడు లక్షలు ఖర్చు చేసి బేస్ వరకు నిర్మించుకున్న పర్వీను రోడ్డులో మొత్తం కోల్పోగా నేటి వరకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తపరిచారు ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి పర్వీన్ కు సత్వరమే పరిహారం అంది విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# ఇంటి స్థలం లేని నిరుపేదలకు తక్షణమే పక్కా గృహాలు నిర్మించాలి

-జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం
-సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్

ఆత్మకూరు జూన్ 19 వార్త సాక్ష్యం

పట్టణం లో ఎంఎం గార్డెన్ నందు జరిగిన ప్రజల వద్దకే పరిపాలన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కు సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి ప్రతాప్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి మాట్లాడుతూ ఆత్మకూరు ప్రాంతంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు నివాస స్థలం కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి తల నెరవేర్చి స్థలం లేని లబ్ధిదారులను గుర్తించి పక్కా గృహాలు నిర్మిస్తామని చెప్పిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు నివాస స్థలం లేని నిరుపేదల వెయ్యి వినతి పత్రాలను గతంలో మున్సిపల్ ఆఫీస్ లో రెవెన్యూ ఆఫీస్ నందు ఇవ్వడం జరిగింది జరిగిందని తెలిపారు ఇంతవరకు మాకు న్యాయం జరగలేదు కావున ఇకనైనా వినతి పత్రాలను పరిశీలించి అర్జీదారులకు ఇంటి స్థలం కేటాయించి పేదలను ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్ ఏఐటియుసి ఆత్మకూరు తాలూకా అధ్యక్షులు ఏ బీసన్న ఏఐటియుసి తాలూకా హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు చాంద్ బాషా,లల్లు తదితరులు పాల్గొన్నారు.



వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక Editor : SAGINALA RAVI KUMAR



# శ్రీశైలం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మహానంది దంపతులు కృషి

-వైసిపి పార్టీ వీడి టిడిపి పార్టీలో చేరిన వెంకటాపురం మైనార్టీ నాయకులు

-శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా ముందుకు

-టిడిపి పార్టీ రాజకీయంలో ప్రత్యేక స్థానం దక్కించుకున్న మహానంది రాజేంద్రారెడ్డి దంపతులు

ఆత్మకూరు జూన్ 19 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గం రాజకీయాలలో యువతి యువకులకు ప్రోత్సాహం అందించే విధంగా తమదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తూ టిడిపి పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తూ వైసిపి పార్టీ వీడి టిడిపి పార్టీలో చేరికలకు కష్టపడుతూ పార్టీ జెండాను మోసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుంది అని చెప్పిన మాటలను నేడు మహానంది గంగాదేవి ఆమె భర్త మహానంది రాజేంద్రరెడ్డి చేసిన కీలక రాజకీయాలపై పాఠకులకు వార్త సాక్ష్యం.. ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచ్ మహానంది గంగాదేవి ఆమె భర్త మహానంది రాజేంద్రారెడ్డి గ్రామ ప్రజల కోసం రాజకీయంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు ఈ నేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గస్థాయిలో మహానంది దంపతులు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా రాజకీయాలను కొనసాగిస్తున్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో ఆర్ ఆర్ కన్వర్షన్ ఫంక్షన్ హాల్ లో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిన్నాపురం గ్రామానికి చెందిన వైసిపి పార్టీ మైనార్టీ నాయకులకు టిడిపి కండువాళ్ళతో పార్టీలోకి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సాధారణంగా







ఆహ్వానించారు పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహానంది రాజేంద్రరెడ్డి, పిన్నాపురం మాజీ గ్రామ సర్పంచ్ మహానంది గంగాదేవిలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు పిన్నాపురం గ్రామం నుంచి వైసిపి పార్టీ వీడి టిడిపి పార్టీలో చేరిన మైనార్టీ నాయకుల వివరాలు. హెచ్ఎండి నజీర్ అహ్మద్, జలీల్ అహ్మద్, నూరు అహ్మద్, రసూల్ అహ్మద్, మందకాల మాలిక్, మస్తాన్, ముస్తాక్ అహ్మద్, మహమ్మద్ హుస్సేన్, మిద్దె అలీ భాష, హుస్సేన్ లతోపాటు పలువురు వైసిపి నాయకులు టిడిపి తీర్థం ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువాలతో ఆహ్వానించారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మహానంది గంగాదేవి దంపతులు నియోజకవర్గ రాజకీయాలలో ఆదర్శంగా నిలిచారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి..

-నూతన ఆసుపత్రి అందుబాటుతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయి..

-తిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

-తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

వార్త సాక్ష్యం జూన్ 19 ఖమ్మం

ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజ కవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకుసౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగిం చుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ, ఉమామహేశ్వరరావు, తిరుమలా యపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యా బోధనలో, అడ్మిషన్లు వైరా కాలేజీ ముందు ఉండాలి

-ప్రభుత్వ ఇచ్చిన ఉచిత పుస్తకాలు మంచిగా సద్వినియోగం చేసుకోవాలి విద్యార్థులకు సూచన..

-ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాశాఖ జిల్లా అధికారి రవిబాబు

వార్త సాక్ష్యం జూన్ 19 ఖమ్మం

విద్యా బోధనలో ,కాలేజ్ అడ్మిషన్లు ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందంజలో ఉండాలని ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి బాబు తెలిపారు. ఈరోజు స్థానిక వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీలో భాగంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసం వీరాస్వామి గారి ఆధ్వర్యంలో జరిగిన స్టాఫ్ సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు మరియు సిబ్బంది ఈ పోటీ యుగములో పోటీ ప్రపంచంలో అంకితభావంతో పనిచేసి విద్యాబోధనలో, అడ్మిషన్ పెంచడంలో కీలకమైన పాత్ర వహించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్స్ ను పరిశీ లించడం జరిగింది. సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇంకా కళాశాల అడ్మిషన్లు అతి తొందరలో పెంచాలని టార్గెట్ ను మించి చేయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పాలని ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలతో పాటు, ప్రాక్టికల్స్ కూడా అన్ని సబ్జెక్టులో నిర్వహించాలని ,వారికి సమాజం లోని అన్ని విషయాలు అర్థం



అయ్యేటట్లు సంబంధిత అధ్యాపకులు చూడాలని కోరారు. సైన్స్ అధ్యాపకులు మారుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులకు టెక్స్ట్ బుక్ నాలెడ్జి తో పాటు కొత్తగా వస్తున్న మార్పుల్ని తెలియజేయాలని , విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు చేపించి అక్కడ విషయాలు తెలియజేయాలని కోరారు. వాటిలో ప్రాక్టికల్స్ చేపించాలని కోరారు. అదేవిధంగా ఒకేషనల్ అధ్యా కులు రోబోట్ మెకానిక్ లో వస్తున్న కొత్త విషయాలని విద్యార్థులుకు విద్యార్థులకు తెలియజేస్తూ, వారికి ప్రాక్టికల్ నాలెడ్జి అందించాలని, వొకేషనల్ విద్యార్థుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. విద్యార్థులు హాజరశాతం పెంచడానికి ప్రతిరోజు అధ్యాపకులు కృషి చేయాలని ఎప్పటి కప్పుడు సెల్ఫోన్ ద్వారా వారి తల్లిదండ్రులకు మెసేజ్లు పంపించాలని కోరారు. అదేవిధంగా అకాడమిక్ సంబంధించిన విషయాల న్నిటిని అధ్యాపకులకు తెలియజేశారు. త్వరలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అల్పాహారం,మిడ్ డే మీల్స్ పథకాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించడం జరిగింది .అనంతరం ఇంటర్ బోర్డు పంపిణీ చేసిన తెలుగు అకాడమీ ఉచిత పుస్తకాలను ఇంటర్ విద్యాధికారి రవిబాబు మొదటి సంవత్సర విద్యార్థులకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పంపిణీ చేస్తూ ,విద్యార్థులు ఈ ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పోటీ పరీక్షలకు ఈ పుస్తకాలు బాగా ఉపయో గపడతాయని, వారు మంచి ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసం వీరాస్వామి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## ఫాస్ట్ ఫుడ్ గోదాములో బయటపడ్డ షాకింగ్ బండారం!

-అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల తయారు!

-ఫుడ్ సేఫ్టీ అధికారులు,సిటీ పోలీసులు సంయుక్తంగా నిర్వహిస్తున్నతనిఖీలు



వార్త సాక్ష్యం

హైదరాబాద్ మహానగరంలో గత రెండు రోజులుగా ఫుడ్ సేఫ్టీ అధికారులు, హైదరాబాద్ సిటీ పోలీసులు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీలు కల్తీ ఆహార వ్యాపారుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న నాణ్యతలేని, అపరిశుభ్ర ఆహార తయారీ కేంద్రాలపై అధికారులు వరుసగా దాడులు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా చార్మినార్ పరిధిలోని హుస్సేనీఆలం ప్రాంతంలో ఉన్న అల్ అక్బర్ ఫాస్ట్ ఫుడ్ గోదాము పై హెచ్-ఫాస్ట్ ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం ఆకస్మికంగా దాడులు చేపట్టింది. తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండానే గోదామ ను నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఆహార పదార్థాల తయారీలో నిషేధిత కృత్రిమ రంగులను వినియోగిస్తున్నట్లు బయటపడింది. అలాగే ఒకసారి ఉపయోగించిన వంట నూనెను పదేపదే వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు తేలింది.అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల తయారు! అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు 110 కిలోల ఫ్రైడ్ చికెన్, 90 లీటర్ల వంట నూనెతో పాటు కృత్రిమ రంగులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకుని ఫుడ్ సేఫ్టీ చట్టం కింద కేసు నమోదు చేశారు.ఇటీవలి రెండు రోజులుగా నగరంలోని పలు హోటళు ,, రెస్టారెంట్లు, ఆహార గోదాములపై నిర్వహించిన తనిఖీల్లో నాణ్యతా ప్రమాణాల ఉల్లంఘనలు బయటపడిన నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, ఆహార కల్తీపై జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగిస్తామని హైదరాబాద్ సిటీ పోలీసులు స్పష్టం చేశారు. అనుమానాస్పద ఆహార పదార్థాలు, కల్తీ ఆహారంపై ఫిర్యాదులు ఉన్నవారు 8712661212 టోల్ ఫ్రీ నంబర్కు సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి సద్వినియోగంలో అశ్వారావుపేట మొదటి స్థానంలో ఉంది

-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



వార్త సాక్ష్యం జూన్ 18 ఖమ్మం

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలోని ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని సందర్శించిన అశ్వారావుపేట నియోజకవర్గంలోని అనారోగ్య బాధితుల నుంచి సేకరించిన ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేశారు. నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బాధితులకు వైద్య ఖర్చుల భారం తగ్గేలా ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత గల వారి వైద్య అవసరాలకు అండగా నిలుస్తోందని నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సహాయం అందే వరకు తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా ఆసుపత్రి వైద్యులకు సూచించారు.



# దమ్మపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై కేటీఆర్ అవినీతి, అక్రమాలు,

-ఇందిరమ్మ ఇళ్ల పై చేసిన ఆరోపణలను ఖండించిన దమ్మపేట కాంగ్రెస్ శ్రేణులులి

వార్త సాక్ష్యం దమ్మపేట, జూన్ 19,

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో రాహుల్ గాంధీ కీలకమైన వ్యక్తి అని, దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని, దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ అన్నారు. శుక్రవారం దమ్మపేట మండల కేంద్రంలోని వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించు కుంటూ కాంగ్రెస్ శ్రేణులు వేడుకలు జరిపారు. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, హ్యాపీ బర్త్ డే టూ రాహుల్ గాంధీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, అత్తులూరి వెంకట రామారావు మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించారని, ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టకుండా మన్మోహన్ సింగ్ ని ప్రధాని చేశారని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ దేశ ఐక్యత కోసం పనిచేస్తున్నారని తెలిపారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని, ఇందుకు ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అవినీతి, అక్రమాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అంశాలను ప్రస్తావిస్తూ చేసిన విమర్శలు ఖండించిన దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి కనపడకపోతే మాట వస్తే చూపిస్తాం అని ఎద్దేవా చేశారు, పంచాయతీకి 10 సం.లలో 20 ఇండ్లు కట్టి, రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రభుత్వం నడిపిన వ్యక్తులా మా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని విమర్శించేది. స్వయాన కే.టి.ఆర్ సోదరి కల్వకుంట్ల కవిత 'వీకెండ్ ఎమ్మెల్యే' అన్న మాట గుర్తులేదా కే.టి.ఆర్ కి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి శ్రీనివాసరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, గోపి, అప్పారావు, పగడాల కృష్ణారావు, పసుమర్తి పెద్దబాబు, చక్రాల మల్లేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు, రాంశెట్టి పుల్లారావు, వనమాల శ్రీనివాసరావు, దేవయ్య, వేముల శ్రీను, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కుప్పాల రాంబాబు, అన్నవరపు నాగేంద్రరావు, చిలకా శ్రీనివాసరావు, ధర్మసోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరులో అశ్వారావుపేటకు అగ్రస్థానం

-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

వార్త సాక్ష్యం దమ్మపేట, జూన్ 19

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని సందర్శించారు. నియోజకవర్గంలోని అనారోగ్య బాధితుల నుంచి సేకరించిన సహాయనిధి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సహాయనిధి మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి సద్వినియోగంలో అశ్వారావుపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైద్య అవసరాలకు అండగా నిలుస్తోందని, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సహాయం అందే వరకు తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు.

# రైతును రాజు చేస్తానన్న కాంగ్రెస్... అడుగడుగునా మోసం చేస్తుంది







-రైతును రాజు చేస్తానన్న కాంగ్రెస్... అడుగడుగునా మోసం చేస్తుంది

-రైతు బీమా ప్రీమియం కట్టని దీనస్థితిలో ప్రభుత్వం

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 19 వార్త సాక్ష్యం:

వెల్దుర్తి మండలంలోని నెల్లూరు గ్రామంలో శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పాఠశాలలో నిర్మించిన ప్రహరీ గోడను మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దాపూర్ పిట్టలవాడలో సీసీ రోడ్డు ప్రారంభించారు.మరియు అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్న సమయంలో ఎమ్మెల్యే కేంద్రాన్ని సందర్శించి భోజన ఏర్పాట్లను పరిశీలించారు. చిన్నారులకు స్వయంగా భోజనం వడ్డిస్తూ ఆహారం నాణ్యత, రుచి, పరిశుభ్రత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతు భరోసా కింద ఎకరాకు 12 వేల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఇప్పటికీ రైతులకు పూర్తి స్థాయిలో నిధులు అందించలేదన్నారు. రైతు బీమా, సన్నవడ్లకు బోనస్, పంట కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇటీవల అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, వరి ధాన్యం తడిసి నాణ్యత కోల్పోయినా ప్రభుత్వం రైతులకు అండగా నిలవలేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతు బీమా, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమర్థంగా అమలయ్యాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియాను యాప్‌ల ద్వారా కాకుండా నేరుగా షాపుల ద్వారా అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని ఆమె విమర్శించారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే, యాప్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ఎరువుల దుకాణాల ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు. వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తోందని, ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిల్వలను అందుబాటులో ఉంచాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.వెల్దుర్తి మండలంలో ఆరు మహిళా సమాఖ్య భవనాలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. వెల్దుర్తి కేంద్రంలో రెండు భవనాలు, రామాయంపల్లి, శెట్టిపల్లి, ఉప్పులింగాపూర్, దామరంచ గ్రామాల్లో ఒక్కో భవనం చొప్పున మంజూరయ్యాయని పేర్కొన్నారు. ప్రతి భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు సునీత లక్ష్మారెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి వెల్దుర్తి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సాకారం శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి, వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగే నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్లకు నగదు, పురస్కారాలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 19 వార్త సాక్ష్యం

శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు తగిన ఫలితం లభించింది. సీనియర్ నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్ మాతృ మూర్తి "రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో శంషాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన 32 మంది విద్యార్తిని విద్యార్థులకు మెమెంటో, నగదు పురస్కారాలతో సత్కరించి అభినందించరు . ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కొనసాగించడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాచమల్ల సిద్దేశ్వర్ తీసుకున్న నిర్ణయం విద్యార్థుల పట్ల ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. రాచమల్ల సిద్దేశ్వర్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## కందుల దివ్య ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

-సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న గాంధీజీ విద్యార్థిని కందుల దివ్య

చండూరు వార్త సాక్ష్యం జూన్ 19



చండూరు మార్చి 2026 పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులు సాధించిన గాంధీజీ స్కూల్ విద్యార్థిని కందుల దివ్య ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రశంసా పత్రం అందించి, అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన కందుల దివ్య జి.యడవల్లి గ్రామం నుండి ప్రతిరోజు చండూరు రావడానికి ఇబ్బంది పడి, చండూరులోని షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ వారి బాలికల వసతి గృహంలో సీటును పొంది అక్కడే ఉంటూ గాంధీజీ పాఠశాలలో చదువుకుంది. ఈ సంవత్సరం మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 579 మార్కులతో ఉత్తమ ఫలితాన్ని సాధించింది. బాలికల వసతి గృహంలో ఉంటూ నల్లగొండ జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం నాడు లాల్ బహదూర్ స్టేడియం నందు ప్రశంసా పత్రం అందుకుందని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్ రమ్యశ్రీ తెలిపారు. కందుల దివ్య ను అతని తల్లిదండ్రులను తోటి స్నేహితులు, ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో దివ్య ఉన్నత స్థానంలో ఉండాలని ఆశించారు.

## వర్షాకాల సన్నద్ధత, విపత్తు నిర్వహణపై మండల స్థాయి పారిశుధ్య సమావేశం

-కొత్తగూడ తహసిల్దార్ కొడిచింతల రాజు ఆధ్వర్యంలో



కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 19.వార్త సాక్ష్యం:-

మహబూబాబాద్ జిల్లా, వర్షాకాల సన్నద్ధత అలాగే విపత్తు నిర్వహణపై మండల స్థాయి పారిశుద్ధ్య సమావేశం శుక్రవారం రోజున, కొత్తగూడ చింతల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను సమీక్షించారు. వాటిలో పారిశుధ్యం, మురుగునీటి పారుదల శుద్ధి, వరదల సన్నద్ధత, బలహీన నివాసాల రక్షణ, అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాలు, వ్యవసాయ సన్నద్ధత అలాగే అంతర్-శాఖల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సంబంధిత శాఖా అధికారుల కు, వర్షాకాల సంబంధిత అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అప్రమత్తం గా ఉండాలని అలాగే అవసరమైన సన్నద్ధతను నిర్ధారించుకోవాలని సూచించడం సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కొడిచింతల రాజు , ఎంపీడీఓ మిర్జా మున్వర్ బేగ్, సబ్ ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్, హెల్త్ సిహెచ్ఓ , ఇరిగేషన్ శాఖ విద్యుత్ ఏ ఈ , పంచాయతీ రాజ్ శాఖ, గ్రామ పాలన అధికారి, పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/26/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR


# బిజినెస్

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..



అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు.

అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

## రూ.57,990కే 144హెర్ట్జ్ టీవీ.. మార్కెట్లోకి హైసెన్స్ కొత్త సిరీస్




పెద్ద స్క్రీన్, మంచి పిక్చర్ క్వాలిటీ, గేమింగ్‌కు సరిపోయే హై రిఫ్రెష్ రేట్ కోసం చూస్తున్న వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని హైసెన్స్ కొత్త టీవీ సిరీస్‌ను భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. జుకిూ 144Hz ULED మినీ-ఎల్ఈడీ టీవీ సిరీస్‌ను గురువారం విడుదల చేసింది.ఈ సిరీస్‌లో 55 అంగుళాలు, 65 అంగుళాలు, 75 అంగుళాలు, 85 అంగుళాల మోడళ్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రారంభ ధర రూ.57,990గా నిర్ణయించింది. అయితే ఇవి పరిమిత కాల ఆఫర్ ధరలేనని కంపెనీ తెలిపింది.కొత్త టీవీల్లో ప్రధాన ఆకర్షణ 144Hz నేటివ్ రిఫ్రెష్ రేట్. సాధారణ టీవీలతో పోలిస్తే వేగంగా కదిలే దృశ్యాలు మరింత అద్భుతంగా కనిపిస్తాయని కంపెనీ చెబుతోంది. ముఖ్యంగా గేమింగ్, స్పోర్ట్స్ కంటెంట్ చూసేవారికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. ఈ సిరీస్‌లో ULED మినీ-ఎల్ఈడీ డిస్‌ప్లేను అందించింది. ఫుల్ అరే లోకల్ డిమ్మింగ్ టెక్నాలజీ ఉండటంతో చీకటి సన్నివేశాల్లో నలుపు రంగు మరింత స్పష్టంగా కనిపిస్తుందని, ప్రకాశవంతమైన దృశ్యాల్లోనూ బొమ్మలు బాగా కనిపిస్తాయని కంపెనీ తెలిపింది. పిక్చర్ క్వాలిటీ కోసం HDR10+ అడాప్టివ్, డాల్బీ విజన్ IQ, ఫిల్మ్‌మేకర్ మోడ్ వంటి ఫీచర్లను అందించింది. రంగులు సహజంగా కనిపించేలా పాంటోన్ ధ్రువీకరణ పొందిన Hi-QLED కలర్ టెక్నాలజీని ఉపయోగించింది. ఈ టీవీలు VIDAA స్మార్ట్ ఓఎస్‌పై పనిచేస్తాయి. ప్రముఖ ఓటీటీ యాప్‌లకు మద్దతు ఉంటుంది. రిమోట్ లేకుండా వాయిస్ కమాండ్లతో కూడా నియంత్రించవచ్చు.

## టవర్లు అవసరం లేకుండా ఇంటర్నెట్- జియో భారీ ప్రాజెక్టు సిద్ధం!




మొబైల్ టవర్లు చేరని ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ అందాలంటే ఏం చేయాలి? దీనికి సమాధానంగా ఇప్పుడు అంతరిక్షాన్ని ఉపయోగించుకునే దిశగా అడుగులు వేస్తోంది జియో. భారత్‌కు సొంతంగా ఉపగ్రహాల నెట్‌వర్క్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రిలయన్స్ జియో ప్రకటించింది. జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్ కోసం ప్రత్యేకంగా తక్కువ ఎత్తులో భూమి చుట్టూ తిరిగే ఉపగ్రహాల వ్యవస్థను అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలపై ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా దూర ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, దీవుల వంటి చోట్ల ఇంటర్నెట్ అందించడంలో ఈ సాంకేతికత కీలకంగా మారుతోంది.జియో ప్రతిపాదిస్తున్న వ్యవస్థను ఎల్ఈఓ (లో ఎర్త్ ఆర్బిట్) శాటిలైట్ కాన్స్టిలేషన్ అంటారు. ఇందులో వందల సంఖ్యలో లేదా వేల సంఖ్యలో ఉపగ్రహాలు భూమికి దగ్గరి కక్ష్యలో తిరుగుతాయి. దీంతో సాధారణ శాటిలైట్ సేవలతో పోలిస్తే వేగవంతమైన ఇంటర్నెట్ అందించే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టు అమల్లోకి వస్తే జియో ప్రపంచంలోని అతికొన్ని సంస్థల సరసన నిలవనుంది. ప్రస్తుతం శాటిలైట్ ఇంటర్నెట్ రంగంలో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ వంటి సేవలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. జియో ఇప్పటికే శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలో భాగస్వామ్యాలను పెంచుకుంటోంది. అలాగే దేశంలోనే గ్రౌండ్ స్టేషన్ల నిర్మాణంపై కూడా దృష్టి సారిస్తోంది. ఈ కేంద్రాల ద్వారానే భూమిపై ఉన్న వినియోగదారులు, అంతరిక్షంలోని ఉపగ్రహాల మధ్య సమాచార మార్పిడి జరుగుతుంది. ఈ నెట్‌వర్క్ ఏర్పాటైతే గ్రామీణ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, కొండలు, దీవుల్లో ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించే అవకాశం ఉంది. ఫైబర్ కేబుళ్లు వేయడం కష్టమైన ప్రాంతాల్లో ఇది కీలక పాత్ర పోషించవచ్చు.

## ముక్కోణపు సిరీస్: అఫ్గాన్-ఎ చిత్తు- ఫైనల్‌కు శ్రీలంక-ఎ

ఇంటర్నెట్ డెస్క్:

ముక్కోణపు సిరీస్‌లో భాగంగా దంబుల్లా వేదికగా అఫ్గానిస్థాన్-ఎ జట్టుపై శ్రీలంక-ఎ జట్టు 103 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో శ్రీలంక ఫైనల్‌కు దూసుకెళ్లింది. అక్కడ భారత్-ఎ జట్టుతో ఫైనల్ పోరులో తలపడనుంది. 323 పరుగుల లక్ష్య ఛేదనలో అఫ్గాన్.. 219 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ హస్సన్(74) హాఫ్ సెంచరీతో పోరాడాడు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక-ఎ జట్టు.. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 322 పరుగుల భారీ స్కోర్ చేసింది. అవిష్కా ఫెర్నాండో(110) సెంచరీతో చెలరేగాడు. ఓపెనర్ నిరోషన్ డిక్వెల్లా(66) హాఫ్ సెంచరీ చేశాడు. నవనిందు ఫెర్నాండో(45) రాణించాడు. అఫ్గాన్ బౌలర్లలో ఫరిదూన్ 4, ఫర్మానుల్లా 3, మహ్మద్ ఇబ్రహీం 1 వికెట్ పడగొట్టారు. 323 పరుగుల లక్ష్య ఛేదనలో అఫ్గాన్ జట్టు పూర్తిగా తడబడింది. ఓపెనర్ హస్సన్(74) హాఫ్ సెంచరీ చేశాడు. ఫర్మానుల్లా సాఫీ(43), బహిర్ షా(35) పర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లంతా తీవ్రంగా విఫలమయ్యారు. దీంతో 42.5 ఓవర్లలో 219 పరుగులకు అఫ్గాన్ ఆలౌటైంది. శ్రీలంక బౌలర్లలో దులాజ్ సముదితా 5 వికెట్లతో చెలరేగాడు. మధులాన్ 3, రవిందు ఫెర్నాండో, విజయకాంత్ తలొక వికెట్ పడగొట్టారు. కాగా దంబుల్లా వేదికగా ఆదివారం భారత్-ఎ, శ్రీలంక-ఎ జట్లు ఫైనల్ పోరులో తలపడనున్నాయి.




## వన్డే వరల్డ్ కప్ 2027: రోహిత్, కోహ్లి భవితవ్యంపై బీసీసీఐ రియాక్షన్ ఇదే!

ఇంటర్నెట్ డెస్క్:

వన్డే ప్రపంచ కప్ 2027లో భారత జట్టు కూర్పు గురించి కొంతకాలంగా ఆసక్తికర చర్చ సాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టెస్టు, టీ20లకు వీడ్కోలు పలికిన వెటరన్ ప్లేయర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. యువ ప్లేయర్లకు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్న మేనేజ్ మెంట్. రో-కోను పరిగణనలోకి తీసుకుం టుందా? అనే చర్చ మొదలైంది. ఈ క్రమంలో రో-కో భవితవ్యంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జట్టు భవిష్యత్తు ప్రణాళికలు, ఆటగాళ్ల ఎంపికపై జరుగుతున్న చర్చలు పూర్తిగా అంతర్గత వ్యవహారాలని స్పష్టం చేశారు. మాకు సమర్థవంతమైన నిపుణుల బృందం ఉంది. ప్రతి నిర్ణయంలో సంబంధిత వర్గాల అభిప్రా యాలు తీసుకుంటాం. జట్టు భవిష్యత్తుకు సంబంధి ంచిన అంశాలపై ఎప్పటికప్పుడు చర్చలు జరుగుతూనే ఉంటాయి. అందుకే ప్రత్యేక సమావేశాల అవసరం ఇప్పటి వరకు రాలేదు. రోహిత్, కోహ్లి వన్డే ప్రపంచ కప్‌లో ఆడుతారా? అనే ప్రశ్న చాలా ముంది నుంచి ఎదురవుతోంది. అవన్నీ వ్యూహాత్మక చర్చలు. బోర్డు గదుల్లోనే ఉండాల్సిన అంశాలను మీడియాకు చెప్పడం సరైంది కాదు. వారి భవితవ్యం గురించి ఇప్పుడే ఏం చెప్పలేం. ఆ సమయానికి వారి ఫిట్‌నెస్ సహా పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటాం' అని సైకియా వెల్లడించారు.




### -ప్రభుత్వ నిర్ణయమే కీలకం..

ఐపీఎల్ 2026కి ముందు బంగ్లాదేశ్-భారత్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు ఏర్పడిన సంగతి తెలిసిందే. దాని కారణంగానే టీ20 ప్రపంచ కప్ నుంచి బంగ్లా వైదొలిగింది. అప్పటినుంచి ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా నిలిచిపోయాయి. ఈ అంశంపై కూడా సైకియా స్పందించారు. బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితుల కారణంగా వాయిదా పడిన భారత జట్టు వైట్ బాల్ పర్యటనపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో.. బీసీసీఐ కేంద్ర ప్రభుత్వ విధానాలకే కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.'ఇతర దేశాల రాజకీయ పరిస్థితులతో బీసీసీఐకి సంబంధం లేదు. ద్వైపాక్షిక, అంతర్జాతీయ క్రీడా పోటీల విషయంలో భారత ప్రభుత్వం రూపొందించే విధానాలనే మేము అనుసరిస్తాం. ఏ దేశంలో ఎలాంటి ప్రభుత్వం ఉందనేది మా పరిధిలోని విషయం కాదు. మా పని క్రికెట్ నిర్వహణ మాత్రమే' అని సైకియా పేర్కొన్నారు.

# స్పోర్ట్స్

## భారత హెల్మెట్ ధరించి.. సెంచరీ బాదిన సంగక్కర!




ఇంటర్నెట్ డెస్క్:

శ్రీలంక క్రికెట్ దిగ్గజం కుమార సంగక్కర మళ్లీ బ్యాట్ పట్టి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగక్కర.. తాజాగా ఇంగ్లండ్‌లో జరుగుతున్న విలేజ్ క్రికెట్ టోర్నీలో మైదానంలోకి దిగాడు. షిల్లింగ్‌స్టోన్ క్రికెట్ క్లబ్ తరఫున బరిలోకి అద్భుత సెంచరీతో అదరగొట్టాడు. అయితే బ్యాటింగ్ చేసేటప్పుడు సంగక్కర ధరించిన హెల్మెట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు సంగక్కర కోచ్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఆర్ఆర్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. గురు దక్షిణగా బీసీసీఐ లోగోతో పాటు జాతీయ జెండా ఉన్న ఆ హెల్మెట్‌ను సంగక్కరకు బహుమతిగా ఇచ్చినట్లు తెలుస్తోంది. దాన్ని ధరించి బరిలోకి దిగడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సంగక్కర భారత హెల్మెట్‌తో ఆడిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లో 48 ఏళ్ల సంగక్కర.. బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. కేవలం అనుభవమే కాదు, ఇంకా తన బ్యాటింగ్‌లో పదును ఏమాత్రం తగ్గలేదని నిరూపించాడు. అతడు 168 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 16 ఫోర్లు, 11 సిక్సర్లు ఉండగా మొత్తం 130 పరుగులు బౌండరీల ద్వారానే వచ్చాయి. తన ఇన్నింగ్స్‌తో పాటు భారత హెల్మెట్ ధరించడంతో సంగక్కర నెట్టింట వైరల్‌గా మారాడు.

# 'నాగబంధం' ట్రైలర్ విడుదల-విజువల్స్ అదుర్స్!

**-విరాట్ కర్ణ హీరోగా పాన్ ఇండియా చిత్రం 'నాగబంధం'**

**-విడుదలైన ఆసక్తికరమైన థియేట్రికల్ ట్రైలర్**

**-అభిషేక్ నామా దర్శకత్వంలో మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్**

**-జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల**

విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం - ది సీక్రెట్ ట్రెజర్'. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం హైదరాబాద్ లోని ప్రసాద్స్ పీసీఎక్స్ మల్టీప్లెక్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఘనంగా విడుదల చేశారు. అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ట్రైలర్ విడుదల కావడంతో అంచనాలు మరింత పెరిగాయి.ప్రాచీన విష్ణు ఆలయాల నేపథ్యంలో సాగే ఈ కథలో 'నాగబంధం' అనే రహస్య ఆచారాన్ని, నిధి అన్వేషణను ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. బ్రహ్మ కమలం, అనంత పద్మనాభ స్వామి ఆలయం వంటి అంశాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. భారీ విజువల్స్, కవచాలు ధరించిన ఏనుగులు, అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకే స్టూడియోస్ సంస్థలు సుమారు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. విరాట్ కర్ణకు జోడీగా నభా నటేష్, ఐశ్వర్య మీనన్ నటిస్తుండగా.. జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, రిషభ్ సాహ్నీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'వరల్డ్ ఆఫ్ నాగబంధం' టీజర్‌కు 35 మిలియన్లకు పైగా వ్యూస్ రావడం విశేషం.



## 'లవ్ గురూ'గా మారిన రాజమాత.. రమ్యకృష్ణ హోస్ట్‌గా డేటింగ్ రియాలిటీ షో!



రాజమాత శివగామిగా పాన్ ఇండియా స్థాయిలో మెప్పించిన సీనియర్ నటి రమ్యకృష్ణ సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. లవ్ ఫెయిల్ అయిన వారి కోసం ఆమె 'లవ్ గురూ'గా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ 'బానిజే ఏషియా' సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న తమిళ డేటింగ్ రియాలిటీ షో 'సెకండ్ లవ్'కు రమ్యకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈ షో త్వరలోనే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమ్ కానుంది.

**-'సెకండ్ లవ్' కాన్సెప్ట్ ఏంటి?**

జీవితంలో ప్రేమ విఫలమై, బ్రేకప్ లేదా విడాకులతో బాధపడుతూ ఒంటరిగా ఉన్న 12 మంది సింగిల్స్ (యువతీ యువకులు) ఈ షోలో కంటెస్టెంట్లుగా పాల్గొంటారు. గత చేదు జ్ఞాపకాలను మర్చిపోయి, తమ జీవితంలో రెండోసారి ప్రేమను వెతుక్కునేందుకు ఈ షో వారికి ఒక వేదిక కానుంది. ఒకే విల్లాలో ఉండే ఈ కంటెస్టెంట్లు రకరకాల టాస్కులు, భావోద్వేగపూరితమైన చర్చల ద్వారా ఒకరినొకరు అర్థం చేసుకుంటారు. రమ్యకృష్ణ పాత్ర హోస్ట్‌గా రమ్యకృష్ణ ఈ 12 మంది కంటెస్టెంట్ల భావోద్వేగాలను పంచుకుంటూ వారు మళ్లీ మనసు విప్పి ప్రేమించడానికి ఒక మార్గదర్శిగా తోడుంటారు. షో ముగిసే సమయానికి వారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకుని సరికొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు.

## బాలయ్య సినిమాలో కాజల్.. ఫస్ట్ లుక్ విడుదల



నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ '#NBK111' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోందని టీమ్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. అంతేకాదు, ఈరోజు కాజల్ బర్త్‌డే సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఎప్పుడూ అల్ట్రా గ్లామరస్‌గా కనిపించే కాజల్.. ఈ పోస్టర్‌లో పక్కా డీసెంట్ అండ్ ఇంటెన్సివ్ లుక్‌లోకి మారిపోయింది. నీలిరంగు గళ్ళ చీర, కళ్లద్దాలు పెట్టుకుని, జుట్టు ముడివేసి ఒక పవర్‌ఫుల్ ప్రభుత్వ అధికారిణిలాగా లేదా ఒక సీరియస్ లాయర్ లాగా కనిపిస్తోంది. ఆమె వెనుక ఉన్న పాత రోజుల నాటి ఆఫీస్ సెటప్, టేబుల్‌పై ఉన్న ఫైళ్లు చూస్తుంటే.. బాలయ్య సినిమాలో కాజల్ క్యారెక్టర్‌కు చాలా వెయిట్ ఉందని అర్థమవుతోంది. గతంలో బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో మనకు తెలిసిందే. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ భారీ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

## తొలిసారి అరబిక్ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం- విడుదలైన 'బాబ్' సౌండ్‌ట్రాక్

**-'బాబ్' పేరుతో తెరకెక్కిన సైకలాజికల్ ఫాంటసీ-థ్రిల్లర్**

**-మొత్తం 10 పాటలతో విడుదలైన ఒరిజినల్ సౌండ్‌ట్రాక్**

**-అన్ని ప్రధాన స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్న ఆల్బమ్**

**-ఇదొక అర్థవంతమైన ప్రయాణమని వ్యాఖ్యానించిన రెహమాన్**

ఆస్కార్ విజేత, విశ్వవిఖ్యాత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ తన సంగీత ప్రస్థానంలో మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆయన తొలిసారిగా ఒక అరబిక్ చిత్రానికి సంగీతం అందించారు. ప్రముఖ దర్శకురాలు నైలా అల్ ఖాజా రూపొందించిన సైకలాజికల్ ఫాంటసీ-థ్రిల్లర్ 'బాబ్' కోసం రెహమాన్ స్వరపరిచిన ఒరిజినల్ సౌండ్‌ట్రాక్ శుక్రవారం విడుదలైంది. ఈ ఆల్బమ్‌లో మొత్తం 10 పాటలు ఉన్నాయి. రెహమాన్‌కు చెందిన కేఎమ్ మ్యూజిక్ లేబుల్‌పై విడుదలైన ఈ సౌండ్‌ట్రాక్‌ను డివో సంస్థ ప్రపంచవ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. అన్ని ప్రధాన మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో ఇది ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ ప్రాజెక్ట్ గురించి రెహమాన్ మాట్లాడుతూ "బాబ్ చిత్రంలోని భావోద్వే గభరితమైన కథ, దర్శకురాలు నైలా సృష్టించిన విలక్షణమైన ప్రపంచం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సినిమాకు తగ్గట్టుగా ప్రామాణికమైన సంగీతాన్ని అందించేందుకు కొత్త శబ్దాలను అన్వేషించాను. అరబిక్ సినిమాల్లోకి ఇది నాకు ఒక అర్థవంతమైన అడుగు" అని వివరించారు. 'బాబ్' చిత్రంలో వాహిదా అనే యువతి, తన కవల సోదరి మరణం వెనుక ఉన్న నిజాన్ని కొన్ని పాత క్యాసెట్ టేపుల ద్వారా కనుగొంటుంది. ఈ ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. షైమా ఎల్ ఫదుల్ ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పటికే హాలీవుడ్, ఆసియా, యూరప్ సినిమాలకు అద్భుతమైన సంగీతం అందించి ప్రపంచ ఖ్యాతి పొందిన రెహమాన్, ఇప్పుడు అరబిక్ చిత్రంతో తన కీర్తిని మరింత విస్తరించుకున్నారు.




# 'వంద దేవుళ్ళు' మూవీ రివ్యూ

'బిచ్చగాడు' చిత్రంతో తెలుగులో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న తమిళ కథానాయకుడు విజయ్ ఆంటోని ఆ తరువాత పలు అనువాద చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను పలకరించాడు. అయితే 'బిచ్చగాడు' స్థాయి విజయాన్ని మాత్రం అందుకోలేకపోయాడు. ఈ సారి 'బిచ్చగాడు' చిత్ర దర్శకుడు శశి దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రం 'వంద దేవుళ్ళు'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. బిచ్చగాడు తరహాలోనే ఈ చిత్రం కూడా అమ్మ కథాంశంతో కావడం విశేషం. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంతో విజయ్ ఆంటోని విజయాన్ని అందుకున్నాడా? ఈ చిత్రంలోని అమ్మ సెంటిమెంట్ ఎంత వరకు వర్కవుట్ అయ్యింది అనేది రివ్యూలో తెలుసుకుందాం. భర్త మరణంతో ఒంటరి మహిళగా సమాజంలో బ్రతుకుతూ తన పిల్లలకు తనే సర్వం అయ్యి పిల్లలను చదివించి, వారిని ఉన్నతస్థానంలో చూడాలని, అందుకోసం కూలీ పని చేస్తూ పిల్లలను పెంచుతుంది వాసవి (శ్వాసిక). సమాజంలో ఒక ఒంటరి మహిళ అనుభవించే అవమానాలు, కష్టాలు అన్నీ ఎదుర్కొంటూ పిల్లలను పెద్ద చదువులు చదివిస్తుంది. అయితే ఊర్లో భర్త లేని మహిళను ఇరుగు పొరుగు వారు చూసే పద్ధతి, వారి అవమానపు మాటలు భరించలేక మళ్లీ పెళ్లి చేసుకుంటే ఈ సూటిపోటి మాటల నుంచి విముక్తి కలుగుతుందని భావిస్తుంది. తమ టీచర్ ద్వారా తల్లి పెళ్లి ఆలోచన గురించి తెలుసుకున్న పెళ్లి వయసుకు వచ్చిన వాసవి పెద్ద కొడుకు అమ్మ నిర్ణయంపై ఎంతో మండిపడతాడు. చిన్న కొడుకు కూడా మొదట్లో తల్లి నిర్ణయాన్ని తప్పుబడతాడు. అసలు కొడుకులిద్దరూ అమ్మ నిర్ణయాన్ని ఎందుకు స్వాగతించలేదు. ఆ తరువాత అదే కొడుకులు అమ్మకు పెళ్లి చేయడానికి ఎంత తపనపడతారు? ఇందుకోసం వారి ప్రాణాలు తెగించి ఊరి పెద్దలతో ఎందుకు ఫైట్ చేశారు? వాసవికి, ఏడుకొండలు( విజయ్ ఆంటోని)కి పెళ్లి జరిగిందా? అనేది మిగతా కథ భర్త చనిపోయిన తరువాత ఓ మహిళ అమ్మగా, ఒంటరిగా తన పిల్లలను ప్రయోజకులను చేయడానికి తను అంతా కోల్పోయి, తన జీవితాన్ని పణంగా పెట్టి పిల్లలను ప్రయోజకులను చేయడానికి అహర్నిశలు శ్రమిస్తుంటుంది. తనకు ఓ జీవితం ఉందనే విషయాన్ని మరిచిపోతుంది. ఇలాంటి ఓ కథాంశంతో అమ్మ కూడా ఓ మనిషే. ఆమెకు మనసుంటుంది. అది తెలియక ఆమె జీవితాన్ని కూడా మనమే బలికేయకూడదు అనే ఓ పర్పస్‌ఫుల్ కథతో, అమ్మ సెంటిమెంట్‌తో దర్శకుడు శశి ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ప్రస్తుత సమాజంలో పల్లెటూర్లలో ఉన్న కట్టుబాట్లు, సంప్రదాయం పేరిట ఉన్న ఇలాంటి విచిత్ర ధోరణుల కారణంతో ఎంతో మంది అమ్మల జీవితాలు ఆరంభ దశలోనే ముగిసిపోతున్నాయనే విషయాన్ని ఈ చిత్రంలో చూపించారు. వాసవి జీవితంతో మొదలైన ఈ కథలో ఒంటరి మహిళగా ఆమె సమాజంలో పడే సంఘర్షణ, అమ్మ, కొడుకుల ప్రేమ ఇవన్నీకథను ముందుకు నడిపించాయి. పిల్లలు పెద్దవ్వడం, ఉద్యోగాలు, ప్రేమ,




వీటితో పాటు వాసవికి మరో జీవితం ఇవ్వాలనే కొడుకుల ఆలోచన ఇవన్నీ ఆసక్తిగానే కొనసాగుతాయి. కథనం స్లోగా కొనసాగిన భావోద్వేగాలు పండటంతో ప్రేక్షకుడు కథలో లీనమవుతాడు. ప్రథమార్థం సాగదీసినట్లుగా, అక్కడక్కడా బోరింగ్ సన్నివేశాలతో ముగుస్తుంది. ఇక ద్వితీయార్థంలోనూ ప్రేక్షకుడి ఊహించిన కథే జరుగుతుందటంతో పెద్ద ఆసక్తికరంగా అనిపించదు. అయితే కథను నడిపిన విధానం, స్క్రీన్‌ప్లే ఆకట్టుకుంటుంది. వాసవి పెళ్లికి ఎదురయ్యే సమస్యలు, వాటిని కొడుకు వివేక్ ఎలా అధిగమించాడు? ఏడుకొండలు పాత్ర పరిచయం ఈ సన్నివేశాలన్నీ కథను ఇంట్రెస్టింగ్‌గా కొనసాగించేటట్లు చేశాయి.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.